

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
మంగళవారం | డిసెంబర్ 05 2023 | www.navatelangana.com

మార్పు కోరిన ఓటరు

- ప్రత్యామ్నాయం దిశగా ప్రజా తీర్పు
- యువత, నిరుద్యోగుల ఓట్లను కొల్లగొట్టిన కాంగ్రెస్
- రైతు, వృద్ధుల ఓట్లు కాపాడుకున్న బీఆర్ఎస్
- మతం ముసుగులో బీజేపీ యువతకు ఎర
- కొత్త ఎమ్మెల్యేలకు అనేక సవాళ్లు



అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పాలన కోరుతూ ప్రజలు తీర్పు ఇచ్చారు. పదేండ్లుగా కొనసాగిన బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలన్న దాంతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారు. ప్రధానంగా నిరుద్యోగులు, యువత మార్పునకు నాంది పలికారు. బీఆర్ఎస్ మరోసారి అధికారం చెజిక్కించుకోవడానికి సర్వశక్తులు ఒడ్డింది. రైతుల, పింఛనర్ల ఓట్లను కాపాడుకోవడంలో బీఆర్ఎస్ గట్టి ప్రయత్నం చేసింది. అర్బన్ ప్రాంతంలోని ఓటు బ్యాంక్‌ను బీఆర్ఎస్ వాడుకోవడంలో విజయం సాధించింది. గ్రామీణ ప్రాంతంలో.. నిరుద్యోగ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు.

2లో...

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



బీసీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

- 16 మంది విద్యార్థినులకు అస్వస్థత
- కల్తీ ఆహారమే కారణం
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

8లో...





సీపీఐ నాయకుడు కృష్ణపై లాఠీచార్జీ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- పార్టీ రాష్ట్ర వర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి
- ఇబ్రహీంపట్నంలో నిరసన ర్యాలీ

8లో...



నా గెలుపు నియోజకవర్గ ప్రజలకు అంకితం

- మరో ఐదేండ్లు ప్రజా సేవ చేస్తా
- నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

8లో...

ప్రేమజంట ఆత్మహత్య

- ఇంట్లో తెలువడంతో మందలింపు
- మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న జంట
- వికారాబాద్ జిల్లాలో ఘటన

వార్త మెయిన్ పేజీలో...

హుడా కాలనీ స్కూల్ సమీపంలో పొంగుతున్న డ్రయినేజీ

- పట్టించుకోని అధికారులు



8లో...

సిట్టింగ్ సీట్లు కోల్పోయిన గులాబీ

- అభ్యర్థులపై వ్యతిరేకతే కారుకు గండి
- ఉమ్మడి జిల్లాలో 7 స్థానాల్లో ఓటమి
- కొన ఊపిరితో బయటపడ్డ చేవెళ్ల

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కారుకు తిరుగులేదని భావించిన.. బీఆర్ఎస్ నాయకులకు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పు ఇచ్చారు. రైతు బంధు, దళిత బంధు, బీసీ బంధును నమ్ముకున్న బీఆర్ఎస్ నట్టేటా మునిగింది. ప్రభుత్వ పథకాల్లో ఎమ్మెల్యే చేసుకున్న జోక్యం.. ఎన్నికల్లో ప్రభావం చూపినట్టు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలపై ఉన్న ప్రజా వ్యతిరేక.. కారుకు గండికొట్టింది. ప్రజా వ్యతిరేకత ఉన్న అభ్యర్థులను గమనించి.. అభ్యర్థులను మార్చాల్సి ఉన్నప్పటికీ దానిని గమనించని బీఆర్ఎస్ అధిష్ఠానం అబాసు పాలైనట్టు రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

7లో...

క్షేత్ర స్థాయిలో బలోపేతం అవుదాం



- బీజేపీ నాయకులు రవికుమార్ యాదవ్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

క్షేత్ర స్థాయిలో బలోపేతం అవుదామని బీజేపీ నాయకులు రవికుమార్ యాదవ్ అన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల ఓటమి నేపథ్యంలో మసీద్‌బండ కొండాపూర్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం అభ్యర్థి శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ గెలుపోటములు సహజమని అన్నారు. కష్టపడి పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు, డివిజన్ అధ్యక్షులకు, వివిధ మోర్చా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది సరైన రీతిలో పనిచేయకపోవడం వలన, బూత్ సాయి ఫుల్ మేనేజ్‌మెంట్‌లో సరైన ప్రచారం చేయక ఓట్లు అనుకున్న స్థాయి రాలేదని అభిప్రాయపడ్డారు. అధిష్టానం కూడా సీటు కేటాయించడంలో కాలయాపన చేయడం కూడా పార్టీ గెలుపుకు పెద్ద మైనస్ అని తెలిపారు. ఏదేమైనా పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకూ అండదండగా ఉంటుందని తెలిపారు. అందరూ పని చేయాలని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు.

సౌత్ ఇండియా బ్యాంక్‌లో సర్వర్ డౌన్



- ఇబ్బందులు పడిన ప్రజలు



నవతెలంగాణ-గండిపేట్

వట్టినాగులపల్లి గ్రామంలో సౌత్ ఇండియా బ్యాంక్‌లో సర్వర్ డౌన్ అయింది. సోమవారం స్థానికులు బ్యాంక్‌లోకి వచ్చిన డబ్బుల్ డ్రా చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సర్వర్ డౌన్ ఉండడంతో గంటల కొద్ది ఎదురు చూశారు. బ్యాంక్ ఉన్నత అధికారులు స్పందించి సమస్యను పరిష్కారించాలని ఖాతాదారులు కోరారు.

ఓడిన ప్రజల కోసం పనిచేస్తా

- కార్యకర్తలందరూ ధైర్యంగా ఉండాలి



- మణికొండ చైర్మన్ కస్తూరి నరేందర్

నవతెలంగాణ-గండిపేట్

ఓటమికి గల కారణాలను సమీక్షించుకుని రాబోయే రోజుల్లో ముందుకెళ్తామని మణికొండ ఛైర్మెన్ కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. సోమవారం గండిపేట్ మండలం మణికొండ మున్సిపాలిటీలో ముఖ్య కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని ధైర్యంగా ముందుకెళ్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రజా సమస్యలను పరిష్కరించుకునేందుకు కృషి చేస్తామన్నారు. తన కోసం పని చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, పూలపల్లి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్ (కృష్ణ) మాజీ సర్పంచులు హరికృష్ణ, గండయ్య, అంజనేయులు, కాం గ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు పాపిరెడ్డి, మైలారం శ్రీనివాస్, పద్మారావ్, నరేందర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మార్పు కోరిన ఓటరు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ 7 నియోజకవర్గాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 5 నియోజకవర్గాల్లో గెలుపొందింది. వారిలో అత్యధిక మెజార్టీ ఓట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే గాంధీ 46,647 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి 40,145 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 268 ఓట్ల మెజార్టీతో చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలే యాదయ్య గెలుపొందారు.

ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మూడు పర్యాయాలుగా ఎదురులేని నేతగా కొనసాగారు. ఈ సారి కూడా తమ గెలుపునకు ఎదురులేదని భావించారు. కానీ పరిస్థితులు తలకిందులు అయ్యాయి. మంచిరెడ్డిపై అత్యధిక మెజార్టీతో మల్‌రెడ్డి రంగారెడ్డి విజయం సాధించారు. మల్‌రెడ్డి విజయం వెనక కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు.. లోకల్‌గా బీఆర్ఎస్ అభ్యర్థిపై వ్యతిరేకతతో ఓటర్లు కాంగ్రెస్‌కు మొగ్గు చూపడంతో జిల్లాలో విజయం సాధించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలో అత్యధికం మెజార్టీ సాధించిన జాబితాలో మల్‌రెడ్డి రంగారెడ్డి నిలిచారు.

మహేశ్వరం నియోజకవర్గంలో త్రిముక పోటీ కొనసాగింది. ఇక్కడ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటాపోటీ ఉంటుందని ఊహించారు. కానీ మహేశ్వరం అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాల్లో కలిసి ఉంటుంది. అయితే అర్బన్ ప్రాంతాల్లో బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓటర్లు అకర్షితులు అయ్యారు. ఈ ప్రాంతంలో మైనార్టి ఓట్లు ఎక్కువగా ఉండటంతో బీజేపీ తన బలాన్ని పుంజుకుంది. ముస్లింలను ఎర వేసి.. హిందూ ఓట్లను క్యాచ్ చేసుకోవడంలో బీజేపీ విజయం సాధించింది. దీనికి తోడు ఇక్కడ దేశ ప్రధాని మోడీ కూడ వచ్చి ఎన్నికల ప్రచారం చేయడంతో హిందూ ఓట్లు ఈ ఎన్నికల్లో కొంత ప్రభావం చూపింది. ఈ ప్రాంతంలో రెండవ స్థానంలో బీజేపీ నిలిచింది. బీఆర్ఎస్‌ను అర్బన్ ప్రాంతం ఓట్లు గట్టెక్కించాయి. రూరల్ ప్రాంతాల్లోని ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినప్పటికీ ఇక్కడ అర్బన్ ఓటు బ్యాంక్ ఎక్కువగా ఉండటంలో గులాబీ విజయానికి అర్బన్ ఓటు బ్యాంక్ నాంది పలికింది. బీఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి 26,158 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ విజయానికి.. ఈ ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గాంధీ గెలుపునకు పట్టకట్టినట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో పెద్ద నిరుదోగ్య సమస్యలు లేవు.. ఇక్కడ అంత ఏదో ఒక పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నవారు ఉన్నారు. దానికి తోడు రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థను మెరుగు పర్చడంతో ఈ ప్రాంతంలోని ఓటర్లు గులాబీ వైపు మొగ్గు చూపారు. దీంతో ఈ ప్రాంతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గాంధీని 46,647 ఓట్ల మెజార్టీతో గెలిపించారు.

కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ చెతికిలపడింది.. కనీసం ప్రత్యర్థికి పోటీనిచ్చే స్థాయిలో కూడా లేకుండ పోయింది. బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య హోరాహోరీ పోటీ కొనసాగింది. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రజల పట్ల చూపిన నిర్లక్ష్యం.. తన ఓటమి ప్రధాన కారణమైంది. కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రజలతో ఉన్న సంబంధాలు.. కాంగ్రెస్ వేవ్ తమ గెలుపునకు సహకరించాయి. బీజేపీ అభ్యర్థి చివరి వరకు పోరాటం చేసినప్పటికీ.. స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. అయితే ఇక్కడ బీజేపీ అభ్యర్థి చారి వరుస ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందుతున్నారు. ఇది ఆరోసారి ఓటమి చెందడం.. ఆచారిపై ప్రజలకు సింపతి ఉన్నప్పటికీ దానిని క్యాచ్ చేసుకోవడంతో కొంత నిర్లక్ష్యం జరిగినట్టు తెలుస్తోంది.

వికారాబాద్‌లో నాలుగుకు.. నాలుగు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. వికారాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్.. ఎస్సీ సామాజిక వర్గం అయినప్పటికీ.. ఇక్కడ ఎస్సీలకు చేసింది ఏమీ లేదు.. ఎస్సీల ఆదరణ పొందడంలో విఫలమైయ్యారు. ఇక్కడ ఆనంద్ ఓటమికి ప్రధాన కారణం.. ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమని తెలుస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్‌కుమార్ విజయం సాధించారు. పరిగిలో బీఆర్ఎస్ అభ్యర్థి మహేశ్‌రెడ్డికి మంచి పేరు ఉన్నప్పటికీ.. రెండు పర్యాయాలు అవకాశం ఇచ్చిన ప్రజలు.. మార్పును కోరుతూ కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డిని గెలిపించారు. తాండూరులో బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి గత ఎన్నికల్లో కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్‌లో చేరారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసారి ఓడించినట్టు తెలుస్తోంది. ఇక్కడ అనుహ్యాంగా తెర మీదికి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి విజయం సాధించారు. కొడంగల్‌లో కాంగ్రెస్ హవా కొనసాగింది. రేవంత్‌రెడ్డి సీఎం అభ్యర్థి అని ప్రచారం చేయడం. ఇక్కడ ప్రజల కాంగ్రెస్‌కు పట్టం కట్టారు.

రాజేందర్‌నగర్ నియోజకవర్గంలో వరుసగా నాలుగోసారి బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఉండాల్సి పోటీ.. కాస్తా బీజేపీ, బీఆర్ఎస్ మధ్య కొనసాగింది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి అనుహ్యాంగా తెర మీదికి తీసుకురావడం ప్రజలకు ముఖ పరిచయం తక్కువగా ఉండటంతో ఇక్కడ కాంగ్రెస్ దెబ్బపడింది.

చేవెళ్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హోరాహోరీగా సాగింది. ఇక్కడ కాంగ్రెస్‌కు విజయ అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ.. కాంగ్రెస్ నేతలు కొంత మంది భీం భరత్‌కు టికెట్ రావడాన్ని వ్యతిరేకిస్తూ.. ఎన్నికల్లో పెద్దగా జోక్యం చేసుకోకపోవడంతో కొంత దెబ్బకొట్టినట్టు ఆ పార్టీ శ్రేణులు తెలుపుతున్నారు. ఇక్కడ బీఆర్ఎస్ కేవలం 268 ఓట్లతో గట్టెక్కింది.

రాజేంద్రనగర్ గడ్డ.. ప్రకాష్‌గౌడ్ అడ్డ..

- నాలుగోసారి ఎమ్మెల్యేగా విజయం
- బీఆర్ఎస్ నాయకుల సంబురాలు









నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ గడ్డన.. ప్రకాష్ గౌడ్ అడ్డ బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం గండిపేట్ మండల బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే నివాసంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ... ప్రజలు తమను నాలుగో సారి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అండగా ఉంటూ మరింతా సేవ చేస్తామన్నారు. ఐదేండ్లు సేవ చేసేందుకు అవకాశమిచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. కష్టపడి తనను గెలిపించిన కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటామన్నారు. గండిపేట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సింహా సమక్షంలో ఎమ్మెల్యేను సన్మానించారు. నార్సింగి ఛైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి, వట్టినాగులపల్లి నాయకుల సమక్షంలో ఎమ్మెల్యేను సన్మానించారు.

మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీరాములు సమక్షంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. నార్సింగి కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి కో-ఆప్షన్ సభ్యులు ప్రశాంత్‌యాదవ్ సమక్షంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. వట్టినాగులపల్లి, హైదర్షాకోట్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. నార్సింగిలో కౌన్సిలర్ ఉషారాణి, నాయకులు ప్రకాష్‌గౌడ్ గెలుపు పట్ల బాణా సంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు శ్రీరాములు, మైనార్టీ అధ్యక్షులు బషీర్, డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు నిలేష్‌కుమార్, విష్ణువర్ధన్, పర్వేద రాజు, బక్కని సాయికుమార్, హరిశంకర్, మల్లేష్‌యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, రామ్‌యాదవ్, నిలేష్‌కుమార్, గణేష్, మాజీ ఎంపీటీసీలు నాగేష్‌యాదవ్, వెంకటేష్, కుమార్, శ్రీకాంత్, గణేష్, ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





కాంగ్రెస్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా నరసింహారెడ్డి

నవతెలంగాణ-షాద్ నగర్

కాంగ్రెస్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఫరూఖ్ నగర్ మండలం చిల్కమర్రి గ్రామానికి చెందిన చిలకమర్రి నర్సింహారెడ్డి నియమితులయ్యారు. సోమవారం కాంగ్రెస్ జిల్లా కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి చిలకమర్రి నర్సింహారెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి



రావడం సంతోషంగా ఉందనీ, పదేండ్ల అహంకార నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ఇంద్రమ్మ రాజ్యంతో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పాటుపడతామని నూతన జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి తెలిపారు. పార్టీ పటిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు సూచించినట్టు ఆయన తెలిపారు.

కొనసాగుతున్న బుగ్గ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు



- ఈ నెల 12 న ముగింపు
- ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్

నవతెలంగాణ-మంచాల

ప్రతి సంవత్సరం మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో కార్తీక మాసంలో నవంబర్ 27న ప్రారంభమైన బుగ్గ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు ఈ నెల 12వ తేదీన ముగుస్తాయని సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్ తెలిపారు. సోమవారం



మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఈ ఉత్సవాలకు నాలుగు జిల్లాలు అనగా రంగారెడ్డి జిల్లాతో పాటు హైదరాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, తమతమ మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. ఈ పుణ్యక్షేత్రంలో నీరు తూర్పు నుంచి పడమరకు ప్రవహిస్తుందనీ, ఈ ఆలయం దక్షిణ కాశీగా పిలుస్తారని తెలిపారు.

ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు



నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండల కేంద్రంలో ఘంటసాల 101వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గాయకుడు మోహన్ రెడ్డి, ఘంటసాల అభిమాని విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పాడిన పాటలను ఆలపించి, పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం స్థానికులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాయకుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పుట్టి సంగీత ప్రపంచంలో ఉన్నత స్థాయికి ఎదిగిన మహనీయుడు ఘంటసాల అని కొనియాడారు. మూడు దశాబ్దాల పాటు ఆరు భాషల్లో పదివేల పాటలు పాడారని అన్నారు. ఆయన పాడిన చైతన్య గీతాలు నేటి యువతకి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, వెంకటాచారి, పాండు, రాజు, వెంకటయ్య, జంగయ్య, శ్రీనివాసులు, అనంతరాములు, పెంటయ్య, కాలే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఈత చెట్టుపై నుంచి కిందపడి రఘురాములు గౌడ్‌కు తీవ్రగాయాలు

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తిరుమణి రఘురాములు గౌడ్ ఆదివారం సాయంత్ర ఈత చెట్టుపై నుంచి పడిపోవడంతో ఆయనకు తీవ్రగాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసకున్న ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
మంగళవారం | డిసెంబర్ 05 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ అధికారంలోకి రావడం హర్షనీయం

- ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు
- టీజేయూఎం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో అధ్యక్షులు శ్రీశైలం




నవతెలంగాణ-మంచాల

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం హర్షనీయమని ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఆర్టీసీ ఇబ్రహీంపట్నం డిపో టీజేయూఎం అధ్యక్షులు భర్తల శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేండ్ల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొని రాత్రింబవళ్ళు దుర్భర జీవితం గడిపారని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండటం ఖాయమన్నారు.

గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు ఎన్నికల్లో తన గెలుపు కోసం రెండు నెలలుగా ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులకూ, కార్యకర్తలకూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రజా తీర్పును శిరసా వహిస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. గెలుపోటములు సహజమని, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులెవ్వరూ అధైర్యపడొవద్దనీ, తాను ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రజా సమ్యలు ఎప్పటికప్పుడూ పరిష్కరిస్తానని తెలిపారు.

బీఆర్ఎస్ అహంకారమే కాంగ్రెస్ విజయానికి పునాది

- కార్యకర్తల కృషి, ప్రజల తీర్పు మరువలేనిది
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ వీరేశం



నవతెలంగాణ-కేశంపేట

ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసిందికాక, బీఆర్ఎస్ వ్యవహరించిన దురా హంకార శైలే నేడు కాంగ్రెస్ పార్టీ విజయానికి పునాదిగా మారిందని కాంగ్రెస్ కేశంపేట అధ్యక్షులు గూడ వీరేశం అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కోసం కార్యకర్తల కృషి, ప్రజల తీర్పు ఎన్నటికీ మరువలేనివని వారందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో సామాజిక వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయిందని ఆరోపించారు. బీసీ వర్గానికి చెందిన వీర్లపల్లి శంకర్‌కు టికెట్ ఇవ్వడం పట్ల టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రాబోవు ఐదేండ్లలో మండలంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని హామీనిచ్చారు. వీర్లపల్లి శంకర్ గెలుపు కోసం కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే కాలె యాదయ్యకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-షాబాద్

చేవెళ్ల సిట్టింగ్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య మూడవసారి గెలవడంతో సోమవారం ఎమ్మెల్యే యాదయ్య తన సొంత గ్రామం చించల్‌పేటకు వెళ్లి, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన నాయకులకు, కార్యకర్తలకు రుణపడి ఉంటానని యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండ సతీష్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్.మహేందర్‌రెడ్డి, రమేష్, అజయ్‌కుమార్, కృష్ణ, కుమార్ తదితరులు ఉన్నారు.

సబితమ్మను అభినందించిన కేటీఆర్



నవతెలంగాణ-మహేశ్వరం

ఎమ్మెల్యేగా ఐదోసారి గెలుపొందిన సందర్భంగా సబితాఇంద్రారెడ్డికి మంత్రి కేటీఆర్ అభినందించారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సమావేశంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ సబితా ఇంద్రారెడ్డిని ఐదోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడంపై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు పి. కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల ఎమ్మెల్యేను కలిసిన మిర్జాగూడ సర్పంచ్, వార్డు సభ్యులు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

శాసనసభ ఎన్నికలలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మూడవసారి గెలుపొందడంతో సోమవారం మండలం లోని మిర్జాగూడ గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి ఎమ్మెల్యే స్వగ్రామమైన చించల్ పేటకు వెళ్లి ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, వార్డు సభ్యులు వై.ప్రవీణ్ కుమార్, వై.చిట్టెమ్మ, శారద, గోపాల్ నాయక్, నాయకులు ఒగ్గు మల్లేష్, అంజయ్య, రవి, రాజు, బాల్‌రాజ్‌గౌడ్, రమేష్, కిరణ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహేశ్వరం

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మహేశ్వరం పోలీసుస్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాచులూరు గేట్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి సుమారుగా 45 నుంచి 50 ఏండ్లు ఉంటాడు. అతని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోస్టు మార్టం నిమిత్తం మృత దేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అతని ఆచూకి తెలిసిన వారు మహేశ్వరం పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ రవీందర్ తెలిపారు.



తెలంగాణలో మళ్లీ ఇందిరమ్మరాజ్యం

- ఇబ్రహీంపట్నంలో మల్‌రెడ్డి రంగారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపు
- ఆరు గ్యారంటీలతో ప్రజల జీవితాల్లో పెను మార్పు
- కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం మంచి పరిణామమని కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజక నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా మల్ రెడ్డి రంగారెడ్డి గెలిచిన సందర్భంగా ఆరుట్ల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో 6 గ్యారంటీలు అమలుతో ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం పాలన కొనసాగుతుందన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సారథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు రావుల భాషా, గ్రామ కార్యదర్శి దాసరమోని రమేష్, మాజీ సర్పంచ్‌లు సుంకరి పాండు, అనంగల్ల యాదయ్య, కిసాన్ సెల్ మండలాధ్యక్షులు కావలి బుగ్గ రాములు, మార సురేష్, చీమర్ల క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
మంగళవారం | డిసెంబర్ 05 2023 | www.navatelangana.com



మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మర్పల్లి

వికారాబాద్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గడ్డం ప్రసాద్ కుమార్ గెలవడంతో సోమవారం మండల కేంద్రంలోని హనుమాన్ మందిర్ వద్ద 51 కొబ్బరికాయలు కొట్టి కాంగ్రెస్ నాయకులు తమ మొక్కులు చెల్లించుకున్నారు.

కొనుగోలు కేంద్రలను రైతులు సద్వినియోగించుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



నవతెలంగాణ-దోమ

మండల కేంద్రంలోని డీసీఎంఎస్ ద్వారా వానాకాలం (ఖరీఫ్) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో 122 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లభించే విధంగా రైతులు తప్పనిసరిగా 17 శాతం తేమను పరిశీలించుకోవాలన్నారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు జారీ చేసిన టోకెన్ల ఆధారంగా రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. గ్రేడ్-(ఎ) రకం ధాన్యానికి రూ.2,203/- గ్రేడ్ (బి)-రకానికి రూ. 2,183/- లభిస్తుందన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్ని బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమను పరిశీలించే యంత్రాలను సమకూర్చామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేసి ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు రవాణా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సీజన్‌లో జిల్లాలో 2.30 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశముందన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు, రైతులు పాల్గొన్నారు.

రాజ్యాంగ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి





- జిల్లా న్యాయ సహాయ కౌన్సిల్ వెంకటేశం

నవతెలంగాణ-మర్పల్లి

రాజ్యాంగ చట్టాలపై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహనతో ఉండాలని జిల్లా న్యాయ సహాయ కౌన్సిల్ వెంకటేశం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాదికార సంస్థ అధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు చట్టాల గురించి, న్యాయ సహాయం గురించి, జిల్లా న్యాయ సహాయ కౌన్సిల్ వెంకటేశం, డిప్యూటీ కౌన్సిల్ రమేష్ న్యాయవాదిలు మాట్లాడుతూ.. రాజ్యాంగ చట్టాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. ముఖ్యంగా మహిళలపై గృహహింస, వరకట్నం, వేధింపులు, వంటి సంఘటనలు జరిగినప్పుడు ఏ సెక్షన్ల కింద కేసుల నమోదుకు ఫిర్యాదు చేయవచ్చు రాజ్యాంగ చట్టాల గురించి అవగాహన లేకపోవడంతో ఎంతోమందికి అన్యాయం జరుగుతోందన్నారు. ఈ సమావేశం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పాండరీనాథ్ అన్నారు కార్యక్రమంలో ఉపన్యాసకులు గురు పాదప్ప, వీరేశం, భాస్కర్, కార్తీక, రఘువీర్ దాస్. లక్ష్మణ్, మాజీద్, వెంకటేశం,పెంటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు

కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

- మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్

కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కొడంగల్‌లోని తన నివాసంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులు ఇచ్చిన కొడంగల్ నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డి కే ఓటు వేశారని, ఎన్నికల్లో డబ్బులు ఖర్చు పెట్టాలన్న అభ్యర్థులు భయపడే విధంగా కొడంగల్ నియోజకవర్గ ప్రజలు సమాధానం చెప్పారన్నారు. కొడంగల్ నియోజకవర్గ ప్రజలపై పూర్తి నమ్మకం వచ్చిందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో బాధితులు తీసుకొని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రచారం నిర్వహించామన్నారు. ప్రజలకు ఎన్ని డబ్బులు ఇచ్చినా ప్రజలు అనుకున్నది చేశారన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతున్నాడంటే ప్రజల ఆశీర్వాదమన్నారు. ప్రజల్లో మార్పు వస్తుందని చాలామంది నాయకులకు డబ్బులు ఇచ్చి గెలవచ్చు అని ఉండేది ఈ ఎన్నికలు డబ్బులు ఇచ్చిన ప్రజలు ఎవరికి పట్టం కట్టాలనుకుంటే వారికే ఓటు వేస్తారన్నారు. రేవంత్ రెడ్డికి ఇంత పెద్దఎత్తున మెజార్టీ వస్తుందని ఊహించలేదన్నారు. కొడంగల్ నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డికి బ్రహ్మాండమైన మెజార్టీ ఇచ్చారని ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజా తీర్పుతో సంతోషమైందని వచ్చే ఎన్నికల్లో డబ్బులు పంచినా గెలువలేమని ప్రజల తీర్పు గొప్పదన్నారు. పత్రికలకు శక్తి ఉందని ప్రభుత్వాలను కట్టడి చేయడంలో పత్రికల పాత్ర కీలకమన్నారు. ప్రజలతో తమ అనుబంధం విడదీయరానిదని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పాటుపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జయతీర్థచారి, మాజీ జడ్పీటీసీ ఏనుగుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేశాం

- తాండూరు ఆర్డీవో శ్రీనివాసరావు



నవతెలంగాణ-తాండూరు

అందరి సహకారంతోనే తాండూరులో అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేశామని తాండూరు ఆర్డీవో ఎన్నికల అధికారి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల కోడ్ ప్రారంభమైనప్పటి నుంచి కౌంటింగ్ జరిగిన వరకు సహాయ రిటర్నింగ్ అధికారులు, ఏఓ సెక్టోరల్ అధికారులు, రూట్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, వెబ్ కాస్టింగ్ సిబ్బంది, వివిధ శాఖల టీంలు, అకౌంటింగ్ టీం, ఏఈఓలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించారని తెలిపారు. ఎన్నికల నిర్వహణ గురించి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించిన ప్రెస్, మీడియా ప్రతినిధులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డికి ఆనంద్ రెడ్డి సన్మానం



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి గెలుపులో కీలకపాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డిని కాంగ్రెస్ కొడంగల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి ప్రకాష్ రాజ్, సాయిలు కొడంగల్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కొడంగల్‌లో భారీ మెజార్టీతో రేవంత్‌రెడ్డి గెలుపునకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

కొడంగల్‌లో ఎంఐఎం నేతల సంబురాలు



నవతెలంగాణ-కొడంగల్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం వెలువడిన ఫలితాల్లో హైదరాబాద్‌లో ఎంఐఎం అభ్యర్థులు 7 మంది విజయం సాధించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బి.గుల్షన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకులు టపాసులు పేల్చుతూ సంబురాలు జరుపుకుని ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని గెలుపు పట్ల శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొడంగల్‌లో భారీ మెజారిటీతో విజయం సాధించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ హెూదాలో రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసిన రేవంత్ రెడ్డి తెలంగాణకు సీఎం కావడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఎండీ.సర్తజ్ హుసేన్, సయ్యద్ ముస్తఫా, షేక్ రోమన్, ఎండీ.అజర్, ఎండీ.అమీర్ హుసేన్, ఎండీ.సైఫాన్, ఎండీ.అర్షద్, సయ్యద్ మహమూద్, ఎండీ.రెహన్, ఎండీ.పాషా, ఎండీ.దానిష్, ఎండీ.అయూబ్, ఎండీ.అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

దార్గులపల్లిలో రెండు వర్గాల వారిపై కేసులు నమోదు

నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని దార్గులపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి 7:30 గంటల సమయంలో పాత కక్షలు మనసులో పెట్టుకొని గొడవలో పాల్గొన్న రెండు వర్గాల వారిపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేశామని ఎస్సై శ్రీధర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

ధారూరు స్టేషన్ మెథడిస్ట్ జాతర వాహనాల పార్కింగ్ వేలం



నవతెలంగాణ-ధారూరు

మండల పరిధిలోని ధారురు స్టేషన్ గ్రామ పంచాయతీ పరిధిలో నేటి నుంచి అనగా మంగళవారం నుండి 10/12/2023 వరకు జరిగే క్రిస్టియన్ మెథడిస్ట్ జాతర వాహనాలు నిలుపు పార్కింగ్ కోసం 05/12/2023 ఉదయం 10 గంటలకు వేలం పాట నిర్మిస్తున్నట్టు దోర్నాల గ్రామపంచాయతీ పరిధి, ధారూరు స్టేషన్ గ్రామపంచాయతీ పరిధిలో పార్కింగ్ స్థలాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్టు ఈ రెండు గ్రామాల గ్రామపంచాయతీ వేలం పాటలో పాల్గొనే అభ్యర్థులు గ్రామపంచాయతీ ఆవరణ ఉంటుందని గ్రామ సర్పంచ్‌లు తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొని అభ్యర్థులు రూ.300 రుసుము చెల్లించవలసి ఉంటుంది. ఈ గ్రామపంచాయతీలో ఎలాంటి పాతబకాయల రుసుములు గాని ఉన్నచో అలాంటివారు వేలంపాటలో పాల్గొనేందుకు అనుమతించరు. ఈ వేలం పాటలో గెలుపొందిన వారు ద్విచక్ర వాహనాలకు రూ.50, కారు ఇతరత్రా వాహనాలక రూ.100 రుసుము వసూలు చేయడానికి గ్రామపంచాయతీలు తీర్మానిస్తుంది.

మూడు రాష్ట్రాలో బీజేపీకి పట్టం కట్టడం గర్వకారణం



- బీఆర్ఎస్ నీచ రాజకీయాలకు ప్రజలు తగిన గుణపాఠం
- మాయ మాటలతో ప్రజలను మభ్య పెట్టాలనుకుంటున్న కాంగ్రెస్
- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్ కుమార్

నవతెలంగాణ-తాండూరు

తెలంగాణలో బీజేపీకి 8 స్థానాలు కైవసం చేసు కోవడం గతంలో కంటే ఎక్కువ మెరుగుపడ్డామని జి ల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్ కుమార్ తెలిపా రు. సోమవారం తాండూరు పట్టణం బీజేపీ పార్టీ కా ర్యాలయంలో బీజేపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్ కుమార్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో బీఆర్ ఎస్ నాయకులు మరోసారి అధికారంలోకి రావాలని ప్రజలకు డబ్బును ఆశ చూపించి నీచ రాజకీయ పాల న కొనసాగించారని విమర్శించారు. రాజస్థాన్, మ ధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్‌లో బీజేపీ గాలి సాగిందన్నారు. రాష్ట్రంలో 8 స్థానాల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలు పొందడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. కామారెడ్డి లో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వెంకటరమణ గెలు పొందడం బీజేపీ బలంగా ఉందన్నారు. కార్యక్రమం లో కౌన్సిలర్‌లు అంతారం లలిత, మండలాధ్య క్షు లు ఆంజనేయులు, సందీప్ కుమార్ పార్టీ నాయకు లు మండలాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

శంభులింగేశ్వర ఆలయంలో కాంగ్రెస్ నేతలు పూజలు

- బుయ్యని మనోహర్ రెడ్డి గెలుపునకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు
- కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభారాణి



నవతెలంగాణ-పెద్దేముల్

తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ భారీ మెజార్టీతో ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు, గ్రామీణ ప్రజలకు, పట్టణ ప్రజలకు జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శంభు లింగేశ్వర ఆలయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి గెలుపును పురస్కరించుకొని,101 టెంకాయలతో కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గెలుపునకు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ రియాల్, జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా, కోట్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుజ్జమ్మ, మాజీ ఎంపీటీసీలు డాక్టర్ రమేష్ కుమార్, విద్యాసాగర్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు డివై.నర్సింలు, మండల బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆనంద్ చారి, మైనార్టీ సెల్ కన్వీనర్ షబ్బీర్, మాజీ ఉప సర్పంచ్ గోపాలకృష్ణ, నాయకులు రవిశంకర్, పెంటప్ప, చంద్రశేఖర్, మొజీబ్, ఇక్బాల్, చందు, రాంరెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గడ్డం ప్రసాద్ గెలుపునకు కృషి చేసిన నాయకుడు నరోత్తం రెడ్డి

- తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, సర్పంచ్ కొనింటి సురేష్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

మండల కేంద్రంలోని మర్పల్లి మార్కెట్ మండల మాజీ అధ్యక్షుడు నరోత్తం రెడ్డిని నివాసంలో సోమవారం తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, సర్పంచ్ కొనింటి సురేష్ ఆయనను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు గడ్డం ప్రసాద్ పార్టీకి వికారాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేయగా ఆయన గెలుపునకు మోమిన్ పేట మండల కార్యకర్తలతో కలిసి రాత్రింబవళ్ళు కష్టపడ్డారని చెప్పారు. మోమిన్‌పేట మండలం నుంచి కాంగ్రెస్ తరపున ఓట్ల ఆధిక్యత తెచ్చి ప్రసాద్‌ను గెలవడానికి తోడ్పడ్డారని తెలిపారు. ఇలాగే కొనసాగుతూ పార్టీలో అంచెలంచెలుగా ఎదుగాలని ఆకాంక్షించారు. ఆయనతో మోమిన్ పేట మాజీ ఉప సర్పంచ్ కోస్గి నర్సింహులు, రవి, సామేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెల్చాల్ విఠల్ ఉన్నారు.

67వ రాష్ట్ర స్థాయి పోటీలకు భవన్స్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఈ నెల 6వ తారీకున హన్మకొండలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే 67వ రాష్ట్ర స్థాలు అథ్లెటిక్స్ పోటీలకు బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల భారతీయ విద్యా భవన్స్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ చేబోలు ఉమ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 22వ తేదీన సిద్దిపేటలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలలో తమ విద్యార్థులు షార్ట్ పుట్, రన్నింగ్ రేస్, హైజంప్, లాంగ్లింప్ పోటీలలో పి. శిరీష్, సిరిచందన, హృతిక, లంక ధనూష్‌లు పాల్గొని మూడు గోల్డ్ మెడల్స్ తోపాటు, ఒక వెండి పథకాన్ని సాధించినట్టు వివరించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ విజయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్‌ను అభినందిస్తూ, తమ విద్యార్థుల ప్రతిభకు ఆనందం వ్యక్తం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీవాణి, హెడ్ మిసెస్ ఖాసునిర్మలలు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

6 గ్యారంటీలు అమలు చేయకపోతే ఉద్యమాలు తప్పవు

- స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కర్రె శ్రీనివాస్



నవతెలంగాణ-శంషాబాద్

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 6 గ్యారంటీలను అమలు చేయకుంటే ఉద్యమం తప్పదని రాజేంద్రనగర్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కర్రె శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన శంషాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు.. పదేండ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రజలకు సరైన న్యాయం చేయలేదని, అందుకే ఆ పార్టీని తిరస్కరించారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సీఎం కేసీఆర్ పరిపాలన చేయలేదన్నారు. దీంతో విసిగి వేసారిన ప్రజలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కి అధికారం ఇచ్చారని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా నియంతృత్వ పోకడలతో పరిపాలన సాగిస్తే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. గత పార్టీ చేసిన పొరపాట్లను కాంగ్రెస్ చేయొద్దని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీలను ప్రజాస్వామ్యబద్ధంగా అమలు చేయాలన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన గత పార్టీ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ఏ ఒక్కటి చేయలేదని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం పరిపాలన చేయకుంటే కాంగ్రెస్‌ని కూడా ప్రజలు తిరస్కరిస్తారని తెలిపారు.

కష్టానికి ఫలితం దక్కింది

- మండలం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇక్కి శివకుమార్



నవతెలంగాణ-దోమ

కష్టానికి ఫలితం దక్కిందనీ తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిందని మండలం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇక్కి శివ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌లో చేరి టీపీసీసీ వర్కింగ్‌గా బాధ్యతలు చేపట్టి పార్టీ విజయానికి తోడ్పాటును అందించాడని తెలిపారు. ఎన్నో కష్టాలను ఛేదించి నేడు పార్టీలో కీలకపాత్రపోసిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌లో మాస్ ఫాలోయింగ్ ఉన్న నేతగా రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు ఉన్న ఏకైన వ్యక్తిగా పేరున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు.

సిట్టింగ్ సీట్లు కోల్పోయిన గులాబీ

- అభ్యర్థులపై వ్యతిరేకతే కారుకు గండి
- ఉమ్మడి జిల్లాలో 7 స్థానాల్లో ఓటమి
- కొన ఊపిరితో బయటపడ్డ చేవెళ్ల

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కారుకు తిరుగులేదని భావించిన.. బీఆర్ఎస్ నాయకులకు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పు ఇచ్చారు. రైతు బంధు, దళిత బంధు, బీసీ బంధును నమ్ముకున్న బీఆర్ఎస్ నట్టేటా మునిగింది. ప్రభుత్వ పథకాల్లో ఎమ్మెల్యే చేసుకున్న జోక్యం.. ఎన్నికల్లో ప్రభావం చూపినట్టు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలపై ఉన్న ప్రజా వ్యతిరేక.. కారుకు గండికొట్టింది. ప్రజా వ్యతిరేకత ఉన్న అభ్యర్థులను గమనించి.. అభ్యర్థులను మార్చాల్సి ఉన్నప్పటికీ దానిని గమనించని బీఆర్ఎస్ అధిష్టానం అబాసు పాలైనట్టు రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి రంగారెడ్డిలో వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ బోణీ కూడా చేయని పరిస్థితి ఉంది. సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఎదిగిన మెతుకు ఆనంద్‌కు ఇక తమ తిరుగు లేదని అందరూ భావించారు. కానీ సొంత పార్టీ నాయకత్వాన్ని కూడా లెక్క చేయకపోవడం.. స్థానికంగా ప్రజలకు అందుబాటులోకి కూడా రాకపోవడం ఈ ఎన్నికల్లో పెద్ద ఎఫెక్టు చూపింది. సొంత పార్టీ నాయకులు కూడా తనకు సపోర్ట్ చేయకపోవడంతో ఓటమి చవిచూసినట్టు ఆ పార్టీ శ్రేణులు తెలుపుతున్నారు. తాండూరు నియోజకవర్గంలో పైలెట్ రోహిత్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. అయితే ఈ సారి బీఆర్ఎస్ అభ్యర్థిగా కారు గుర్తుపై బరిలో నిలిచినప్పటికీ ప్రజలు ఆదరించ లేదు. దీంతో ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమి తప్ప లేదు. పరిగిలో బీఆర్ఎస్ అభ్యర్థి మహేశ్‌రెడ్డికి స్థానికంగా మంచి పేరు ఉంది. అభివృద్ధిలో కూడా తన వంతు కృషి చేశారు. రోడ్ల నిర్మాణాలు, వంతెనల నిర్మాణాలు చేపట్టారు. వ్యక్తిగతంగా మంచి పేరు ఉన్నప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకత పరిగి నియోజకవర్గం అభ్యర్థి మహేశ్‌రెడ్డిపై పడింది. అనుహ్యంగా ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి విజయం సాధించారు. కొడంగల్‌లో గత ఎన్నికల్లో అనుహ్యంగా గెలుపొందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఈ ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు.

రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, కల్వకుర్తి బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాలను కోల్పోయింది. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి గెలుపునకు తిరుగు లేదని ఆ పార్టీ శ్రేణులు ఊహించారు. కానీ ప్రజాతీర్పు అందుకు భిన్నంగా ఇచ్చింది. ఇందుకు కారణాలు లేక పోలేదు. 15 ఏండ్ల కాలంలో ప్రజలకు అందించిన ఫలాల కంటే.. ప్రజల నుంచి దోచుకున్నది ఎక్కువ అని స్థానికులు చెబుతున్నారు. దానికి తోడు స్థానికంగా కిషన్‌రెడ్డి తనయుడి పెత్తనం ప్రజలపై రోజు రోజుకూ పెరగడంతో విసిగెత్తిన ప్రజలు మంచిరెడ్డిని ఓడించినట్టు ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు.

షాద్‌నగర్, కల్వకుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థులపై స్థానికంగా ఉన్న వ్యక్తిగత వ్యతిరేకత బీఆర్ఎస్‌కు గండికొట్టింది. కల్వకుర్తి జైపాల్‌యాదవ్‌పై స్థానికంగా ఉన్న ప్రజా వ్యతిరేకతతో పాటు సొంత పార్టీ నాయకత్వం కూడా సహకరించలేదు. దీంతో ఇక్కడ బీఆర్ఎస్ మూడో స్థానంలో నిలిచింది. షాద్‌నగర్‌లో అంజయ్య యాదవ్‌పై కొంత మంచి అభిప్రాయం ఉన్నప్పటికీ .. స్థానికంగా కొడుకులు చేసిన కొన్ని అరాచక వ్యవహారాలతో అంజయ్య యాదవ్ ఓటమి చెందారు. ఈ రెండు ప్రాంతాల్లో అభ్యర్థులను మార్చి ఉంటే.. బీఆర్ఎస్ గట్టెక్కెదని ఆ పార్టీ శ్రేణులు దీమా వ్యక్తం చేశారు. ఏదిఏదైనా ఉమ్మడి జిల్లాలో బలంగా ఉన్న బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలింది.

శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

- కార్తీక దీపాలను వెలిగించుకున్న భక్తులు



నవతెలంగాణ-షాబాద్

కార్తీక మాసం సందర్భంగా శివనామస్మరణతో షాబాద్ మండలంలోని చిన్నసోలిపేట్లోని శ్రీవీరభద్రస్వామి ఆలయం, ముద్దెంగూడలోని శివాలయం, కొమర బండలోని శ్రీబుగ్గరామేశ్వరస్వామి, షాబాద్‌లోని శివాలయం, మల్లారెడ్డిగూడలోని శ్రీ మల్లి ఖార్జున స్వామి, సాయిరెడ్డిగూడలోని శివాలయం ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. కార్తీక సోమవారం పురస్కరించుకుని భక్తులు పలు ఆయాల్లో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీక దీపాలను వెలిగించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి ఏటా భక్తులు శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి, తమతమ మొక్కులు తీర్చుకుంటారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-తాండూర్‌రూరల్

తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన గిర్జాపూర్ అంజిలప్ప మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తాండూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, బాధితకుటుంబానికి తక్షణసాయంగా రూ. 5 వేలు ఆర్థికసాయాం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, రఘు, యువకులు, బాధ్యత కుటుంబ సభ్యులు ఉన్నారు.

సబిత ఇంద్రా రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

నవతెలంగాణ - చైతన్యపురి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని సోమ వారం బీఆర్ఎస్ ఆర్కే పురం డివిజన్ ఉపాధ్యక్షులు ఎండీ జాహీద్, ముచ్చింతల జగన్ లు శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో కలిసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వందలాది కోట్ల రూపాయలతో అభివద్ధి పను లు చేశారని, ఆ అభివద్ధి పనులే మంచి మెజార్టీతో గెలిపించాయన్నారు. ఎవరిని కుట్రలు చేసినా సబితమ్మ విజయాన్ని అడ్డుకోలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల శేఖర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సబితమ్మ గెలుపుతో ఆర్కేపురంలో సంబురాలు

నవతెలంగాణ - చైతన్యపురి

బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి పటోళ్ళ సబితా ఇంద్రారెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో ఆర్కేపురంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి పెట్టుకుని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో కాంగ్రెస్‌కే మెజార్టీ ఓట్లు

- ప్రజలందరికీ కృతజ్ఞతలు
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కృష్ణ



నవతెలంగాణ-గండిపేట్

నార్సింగి మున్సిపాలిటీల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు మెజార్టీ రాకుండ చేశామని నార్సింగి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పెద్దపలి కృష్ణ(కిషన్) అన్నారు. సోమవారం నార్సింగి మున్సిపాలిటీలో ఖానాపూర్ గ్రామంలో కార్యకర్తలతో



కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీలో ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ఖానాపూర్ గ్రామ ప్రజలు కాంగ్రెస్‌కు 3 వందలకు పైగా మెజార్టీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని పేదలకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బలపరుస్తామన్నారు. రాష్ట్రంలో పార్టీ గెలవడం పట్ల సంబురాలు చేసుకున్నారు. నాయకులను, కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'గుర్రం డెక్కను వేగవంతంగా తొలగించాలి'

నవతెలంగాణ-సంతోష్‌నగర్

సరూర్ నగర్ పరిసరాలలో గుర్రం డెక్క విపరీతంగా పెరగడంతో కాలనీలలో విపరీత మైన దోమల సమస్య నెలకొంది. ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి, ఎటమాలజీ డిపార్ట్మెంట్‌తో ప్రత్యేకమైన సమా వేశం నిర్వహించి గుర్రం డెక్కను వేగ వంతంగా తొలగించాలని ఆదేశించడంతో సోమవారం సరూర్ నగర్ పరిసరాలలో గుర్రం డెక్కను తొలగించారు. కార్పొరేటర్ పనులను పరిశీలిం చారు. వేగవంతంగా గుర్రం డెక్కను తొలగిం చాలని ఎటమాలజీ డిపార్ట్మెంట్ ఏఈ భారతి సూచించారు. కార్యక్రమంలో కాలనీ అసోసి యే షన్ సభ్యులు, సర్వేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్వేద బతకమ్మ కుంటలో పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

బతుకమ్మ కుంటలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం పరివేద గ్రామంలో జరిగింది. శంకర్‌పల్లి ఎస్ఐ సంతోష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పర్వేద గ్రామానికి చెందిన కావలి కుమార్ (30) వ్యసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. సోమవారం సాయంత్రం బతుకమ్మ కుంట దగ్గర మద్యం తాగాడు. అనంతరం ఈత కొట్టడానికి కుంటలోకి దిగాడు. అందులో మునిగి మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ విజయంతో మల్లాపూర్‌లో సంబురాలు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటంతో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్, మల్లాపూర్ గ్రామాల్లో విజయోత్సవ సంబరాలను కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరుపుకున్నారు. మాజీ జెడ్పిటిసి, బీ బ్లాక్ ప్రెసిడెంట్ బంగారు సత్యనారాయణ, కాంగ్రెస్ జల్ పల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు అహ్మద్ బాం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వంగేటి మధుసూదన్ రెడ్డి, నాయకులు, జంపయ్య, బాలు నాయక్, సాదిక్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, సతీష్‌గౌడ్, భాస్కర్, శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ మహేందర్, ఆంజనేయులు శ్రీధర్, చారి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

బీసీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

- 16 మంది విద్యార్థినులకు అస్వస్థత
- కల్తీ ఆహారమే కారణం
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

నవతెలంగాణ-చేవెళ్ల

మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో 16 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. కల్తీ ఆహారం తినడంతో విద్యార్థులు కడుపు నొప్పితో బాధపడ్డారు. వారు వెంటనే హాస్టల్ సిబ్బందికి చెప్పడంతో విద్యార్థినులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలానికి చెందిన బీసీ హాస్టల్‌ను కొడంగల్‌లో భవన సదుపాయం లేక చేవెళ్ల నియోజకవర్గం ఊరెళ్ళ గ్రామం సాగర్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ మొత్తం 40 మంది విద్యార్థినులు ఉన్నారు. ఆదివారం రాత్రి విద్యార్థినులు అన్నం తిని పడుకున్నారు. అయితే అర్ధరాత్రి 3గంటల సమయంలో కడుపు నొప్పి రావడంతో వెంటనే సిబ్బందికి చెప్పారు. సోమవారం ఉదయం 16 మంది విద్యార్థినులను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మరో పది విద్యార్థినులకు హాస్టల్ లోనే చికిత్స అందించారు.

తక్షణమే స్పందించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ







మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని విషయం తెలుసుకున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ దామోదర్‌రెడ్డి హుటాహుటిన ఆస్పత్రికి వచ్చారు. విద్యార్థుల కండిషన్‌ను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ అయిందని స్కూల్ సిబ్బంది తొందరగా స్పందించడం వల్ల వారి ఆరోగ్యానికి ఎలాంటి హాని లేదని ఆయన తెలిపారు. ఒక్కరు మినహా అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

పేరెంట్స్ తెచ్చిన ఆహారం వచ్చే ఇన్ఫెక్షన్ : ప్రిన్సిపాల్ అనిత

పేరెంట్స్ తెచ్చిన ఫుడ్ తినడం వల్ల ఇన్ఫెక్షన్ అయిందని కళాశాల ప్రిన్సిపాల్ అనిత అన్నారు. హాస్టల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నాయని పిల్లలకు మంచి ఫుడ్ ఇస్తున్నామని వాతావరణంలోని మార్పు వల్ల జరిగి ఉంటుందన్నారు. రెండు కాలేజీలకు కలిపి 1200 మంది విద్యార్థులు ఉంటారని ఇక్కడ ఫుడ్ పాయిజన్ ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రిన్సిపాల్ ఫుడ్ పాయిజన్ జరిగిందని ఒప్పుకోకపోగా పేరెంట్స్ తెచ్చిన బిర్యాని నూడిల్స్ తినడంతో జరిగిందని పేరెంట్స్‌పై నెట్టడం హాస్యస్పదం. ఇంటర్ చదువుతున్న విద్యార్థి పేరెంట్స్ బయటి ఫుడ్ ఏదైనా తెస్తే 40 మంది విద్యార్థినులు అస్వస్థతకు ఎందుకు గురైతరన్న విషయం ప్రశ్నార్థకంగా మారింది. ఇదే విషయంపై హాస్టల్ వార్డెన్ సల్మా బేగంను వివరణ కోరగా పిల్లలు మజ్జిగ తాగడం, వాతావరణంలోని మార్పుతో ఇలా జరిగిందని తెలిపారు. ఈ ఘటనకు వాతావరణంలోని మార్పులే కారమణమని చెప్పారు. మీడియా ద్వారా విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా ఫుడ్ కంట్రోలర్ ఉదయ్ కిరణ్ హాస్టల్‌ను సందర్శించారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వాస్తవ పరిస్థితులు దారుణం

ఉన్నత అధికారుల వివరణ తీసుకున్న అనంతరం మీడియా ప్రతినిధులు హాస్టల్లో కిచెన్‌ను విజిట్ చేశారు. విద్యార్థినులకు మధ్యాహ్న భోజనం వండుతుండగా అండ (బగువని)లో బియ్యంలో ఉన్న లక్క పురుగులు పైన తేలి "పాలలో మీగడ (మలై) మాదిరిగా" తేరుకోవడం కనిపించింది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం దామోదర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అనితకు తెలుపగా వారి దగ్గర ఎలాంటి సమాధానం రాలేదు. ఆ అన్నాన్ని పారబోసి కొత్త అన్నం వండాలని డీఎంహెచ్ఓ చెప్పగా అప్పటికే అన్నం రెడీ అయిపోయింది. కిచెన్‌లో శుభ్రత లేక గదిలో అక్కడక్కడ నల్లగా పాకురు పేరుకుపోయిన దృశ్యాలు కనిపించాయి.

హాస్టల్‌లో గతంలో కూడా ఇదే తంతు

మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో ఇలాంటి సమస్యలు ఇదివరకు చాలానే వెలుగు చూశాయి. మీడియా ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా స్థాయి అధికారులు కళాశాలను సందర్శించారు. అది జరిగి దాదాపుగా సంవత్సరం గడిచినా అనంతరం మళ్లీ అదే సీన్ రిపీట్ కావడం గమనార్హం.

విజయవాడ హైవే దండుమైలారం ఎక్స్ రోడ్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలి



- నితిన్ గడ్కరికి వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రి గడ్కరి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

విజయవాడ హైవే నుంచి దండుమైలారం రానున్న ఎక్స్ రోడ్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మించాలని వీహెచ్‌పీ రాష్ట్ర సహా కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కారిని కలిసి వినతిపత్రం అందజేశారు. దాంతో కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిపై దండుమైలా రం ఎక్స్ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్ నిర్మించమని విజ్ఞప్తి చేశారు. రాచకొండకు వెళ్ళాల్సిన పర్యాటకులతో పాటు ఇబ్రహింపట్నం మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని చెప్పారు. జాతీయ రహదారి విస్తరణ జరిగిన తరువాత ఈ రోడ్డు మరింతగా రద్దీ ఏర్పడిందని చెప్పారు. ఫలితంగా దండుమైలారం-క్రాస్ రోడ్డు వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం ఫ్లై ఓవర్ నిర్మించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే హైదరాబాద్ రీజినల్ అధికారులకు సూచించారు. ఆయనను కలిసిన వారిలో బీజేపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయ మాజీ కార్యదర్శి బాల సుబ్రహ్మణ్యం ఉన్నారు.

నా గెలుపు నియోజకవర్గం ప్రజలకు అంకితం

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

వరుసగా నాలుగోసారి గెలిపించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు తన గెలుపు అంకితం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నామని కార్యకర్తలు అధైర్యపడవద్దని ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయించి నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకూ తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్‌రెడ్డి, ధర్మారెడ్డి, మహేష్, పడమటి శ్రీధర్‌రెడ్డి, సాయి మాలిక్, దయానంద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబాకు అభినందనలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి అరేకపూడి గాంధీ భారీ మెజా రిటీతో మూడవ సారి గెలిచిన సందర్భంగా గచ్చిబౌలి బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను పార్టీ నాయకులు సోమవారం కలిశారు. గచ్చిబౌలి డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఐ నాయకుడు కృష్ణపై లాఠీచార్జీ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- పార్టీ రాష్ట్ర వర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి
- ఇబ్రహీంపట్నంలో నిరసన ర్యాలీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నంలో పోస్టల్ బ్యాలెట్ల అవకతవకలపై జరిగిన ఆందోళనలో సీపీఐ నాయకులు కృష్ణపై అకారణంగా లాఠీచార్జీ చేయడాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి ఖండించారు. వెంటనే పోలీసులు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లాఠీచార్జీకి నిరసనగా ఇబ్రహీంపట్నంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీం పట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, ఇబ్రహీంపట్నం సీఐ గోవిందరెడ్డి, ఎస్సై నాగరాజు బీఆర్ఎస్ కార్యకర్తలుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. పోస్టల్ బ్యాలెట్ అవకతవకల విషయంలో ఆర్డీవో కార్యాలయంలో నిరసన కార్యక్రమంలో భాగంగా శాంతియుతంగా అక్కడ జరుగుతున్న విషయాన్ని తెలుసుకుంటున్న సీపీఐ ఇబ్రహీంపట్నం నాయకులు జంగిలి కృష్ణపై స్థానిక సీఐ గోవిందరెడ్డి విచక్షణారహితంగా దాడి చేసి తల పగలగొట్టారని, శరీరం మొత్తం వాతలు వచ్చే విధంగా గొడ్డును బాదినట్టు బాదారని విమర్శించారు. స్థానిక ఆర్డీఓ, సీఐ బీఆర్ఎస్‌కి అనుకూలంగా వ్యవహరించాలని విమర్శించారు. ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్న అధికారులను రాబోయే ప్రజా ప్రభుత్వంలో సస్పెండ్ చేసి తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే అవినీతి చేసినా ఆర్డీవోను అరెస్ట్ చేయాలి, కానీ నిజాయితీగా ఉన్న పార్టీ నాయకులపై చేయి చేసుకొని విపరీతంగా కొట్టడం చాలా దుర్మార్గమైన చర్యని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీలతో పెట్టుకున్న ఏ అధికారి ఏ నాయకుడు కూడా ముందు పడలేదని కచ్చితంగా ఇలాంటి అవినీతి పరులైన అధికారులు తగిన గుణపాఠం చెబుతామని విమర్శించారు. సీపీఐ నాయకులపై దాడి చేయడం చాలా దురదృష్టకరమని ఇలాంటి సంఘటనలు చేస్తే ప్రతిఘటన తప్పదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కావలి నరసింహ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు హరిసింగ్‌నాయక్, ప్రస్తుత పెద్ద అంబర్‌పేట మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మణ్, సీపీఐ సీనియర్ నాయకులు చివరాల లక్ష్మయ్య, నర్ల శ్రీశైలం, జంగిలి కృష్ణ, కావలి సురేష్, చివరాల యాదయ్య, మంచాల మండల కార్యదర్శి రాజునాయక్, మోతినాయక్, ములుగు నరసింహ, బండ నరసింహ, హనుమండ్ల శ్రీహరి పాల్గొన్నారు.





హుడా కాలనీ స్కూల్ సమీపంలో పొంగుతున్న డ్రయినేజీ



- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-శంషాబాద్

గత కొన్ని రోజులుగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలనీ ప్రాథమిక పాఠశాల సమీపంలో డ్రయినేజీ మ్యాన్ కోళ్ పొంగిపొర్లుతున్నాయి. ఒక మ్యాన్ హెూల్ పొంగి నేలపై పారుతూ మరో మ్యాన్ హెూల్‌లోకి మురుగు వెళ్తున్నది. దీంతో చుట్టుపక్కల దుర్వాసన వెదజల్లుతున్నది. రాష్ట్రస్థాయి అవార్డు పొందిన పాఠశాల వెనుక భాగంలో దుర్గంధంతో విద్యార్థులు చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి డ్రయినేజీ పొంగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	64,200	▲	440
22 క్యారెట్లు	58,850	▲	400
కిలో వెండి	83,500	-	---



చికెన్ ధరలు

హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 88
రిటైల్ (లైవ్)	రూ. 108
స్కిన్‌తో	రూ. 157
స్కిన్‌లెస్	రూ. 178

కమలంలో లొల్లి

రాజస్థాన్‌లో వసుంధర రాజే 'బల ప్రదర్శన'...

సచిన్‌పైలట్‌గా మార్చొదంటూ ఎమ్మెల్యేల ఆగ్రహం





జైపూర్ : ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో సీఎం అభ్యర్థిని ప్రకటించ కుండానే.. బీజేపీ మూడు చోట్ల గెలిచింది. మార్పునకు పట్టం కట్టిన రాజస్థాన్‌లో ముఖ్య మంత్రి ఎన్నిక రగడగా మారుతోంది. యూపీలో యోగిని సీఎం చేసినట్టు.. రాజస్థాన్‌లో నూ ప్రయోగం చేయాలని బీజేపీ భావిస్తోంది. దీనికి వ్యతిరేకంగా వసుంధర రాజే తన ఇంట్లో ఎమ్మెల్యేల సమావేశాన్ని ఏర్పాటు చేయటంతో.. కమలంలో లొల్లి పరాకాష్టకు చేరింది. బీజేపీ అంటే.. క్రమశిక్షణ ఉన్న పార్టీ అని, ఇలాంటి సంస్కృతిని ఎక్కువ కాలం సహించలేమని అధిష్టానం హెచ్చరికలు చేస్తోంది.

మరోవైపు అమాంతంగా 20 మంది ఎమ్మెల్యేలు వసుంధర రాజే ఇంటికి చేరుకోవటం హైకమాండ్‌ను కలవరపరుస్తోంది. వసుంధరకు సీఎంగా పట్టం కట్టేందుకు హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందా.. లేక రాజస్థాన్ మాజీ సీఎం.. నిప్పులు చెరిగేందుకు సిద్ధమయ్యారా అనే చర్చ హాట్ హాట్‌గా సాగుతోంది. ఎందుకంటే కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లేకుండా తన ఇంటి వద్ద ఎమ్మెల్యేల కవాతు నిర్వహించే దమ్ము, ధైర్యం బీజేపీలో ఏ నాయకుడికి లేదు. మరోవైపు సీఎం పదవికి మరో పోటీదారుగా భావిస్తున్న బాల్కనాథ్ ఢిల్లీ చేరుకున్నారు. ఇదిలా ఉంటే వసుంధర బీజేపీలో సచిన్ పైలట్ బాటలో పయనిస్తున్నారా? సచిన్ పైలట్ తన నాయకత్వంలోనే ఎన్నికలు జరిగాయని, కాంగ్రెస్ విజయానికి తానే కారణమని భావించారు. అయితే, ఆయనకు ఎప్పుడూ 20 మందికి పైగా ఎమ్మెల్యేల బహిరంగ మద్దతు లభించలేదు. సచిన్ పైలట్ కాంగ్రెస్‌లో అసమ్మతి గా మారి తన కెరీర్‌లో ఐదేండ్లు ఎలా గడిపారో ఆయనకు మాత్రమే తెలుసు.

వసుంధర బలప్రదర్శన ఎందుకు?

ఎమ్మెల్యేలు వసుంధర ఇంటికి చేరుకుని, ప్రెస్ ముందుకు వచ్చి వసుంధరను సీఎం చేయాలంటూ మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఆమె ఒత్తిడి రాజకీయాలు మొదలుపెట్టారని చెప్పొచ్చు. బీజేపీ నుంచి కొత్తగా ఎన్నికైన జహజ్‌పూర్ ఎమ్మెల్యే గోపీచంద్ మీనా వసుంధర రాజేతో సమావేశమై.. ప్రజలు వసుంధర రాజేను ముఖ్యమంత్రిగా చూడాలను కుంటున్నారని అన్నారు. వసుంధర రాజేను కలిసేందుకు బీవర్ ఎమ్మెల్యే సురేశ్ రావత్ కూడా వచ్చారు. వసుంధర ఇంతకుముందు చాలా బాగా పని చేశారని చెప్పుకొచ్చారు. అంతకుముందు జైపూర్‌లోని వసుంధర రాజే నివాసంలోకి అడుగుపెట్టిన బీజేపీ ఎమ్మెల్యే బహదూర్ సింగ్ కోలీ.. వసుంధర రాజే సీఎం కావాలని అంటూనే తాను కూడా పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉన్నానని , హైకమాండ్ తమ మాట వింటుందని చెప్పడం చర్చ నీయాంశమైంది.

వసుంధరకి ఎలాంటి ఆప్షన్స్ ఉన్నాయి?

పార్టీపై ఒత్తిడి తెచ్చే స్థాయికి వసుంధర తనను తాను తీసుకెళ్తే.. ఫలితం ఆమెకు అనుకూలంగా వస్తుందన్న ఆశ లేకపోలేదు. ప్రస్తుతం ఆమె ఇంటికి దాదాపు 20 మంది ఎమ్మెల్యేలు వచ్చినట్టు సమాచారం. ఆమె ఇంటికి చేరుకోవడానికి ధైర్యం చూపించిన ఎమ్మెల్యేలు వసుంధరకు గట్టి మద్దతుదారులేనన్నది నిజం. అయితే కాంగ్రెస్‌కు చెందిన 69 మంది ఎమ్మెల్యేలు కలిసి కూడా ఆమెకు మేలు చేయలేరు.

2024 లోక్‌సభ ఎన్నికలపై వసుంధర ఆశ

రాజస్థాన్‌లో వసుంధరకు ఇప్పటికీ విపరీతమైన ప్రజా మద్దతు ఉందనడంలో సందేహం లేదు. రాజస్థాన్‌లోని స్థానిక నాయకులలో ఆమె అత్యంత ప్రజాదరణ పొందిన మహిళా నేతగా రాణిస్తున్నారు. ర్యాలీలలో తమ సత్తా ఏంటో చూపారు. రాజ్‌పుత్ కుమార్తె, జాట్ కోడలు, గుర్జార్‌ల సమన్‌ల ఇమేజ్ కారణంగా, ఆమె ప్రతి తరగతిలోకి చొచ్చుకుపోయారు. ఈ కారణంగానే బీజేపీ హైకమాండ్ ఆమెకు పగ్గాలు ఇవ్వకపోగా, ఒంటరిగా ఉండేందుకు కూడా అనుమతించటం లేదు. అయితే ఈ ఎన్నికల్లో వసుంధరలో తన సొంత జిల్లాలో ఏమీ చేయలేకపోయానన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ధోల్‌పూర్ జిల్లాలోని నాలుగు సీట్లలో ఒక్కటి కూడా బీజేపీ గెలవలేకపోయింది. అలా వసుంధర టీమ్‌లోని చాలా మంది ముఖ్యమైన నేతలు ఈ ఎన్నికలలో విజయం సాధించలేకపోయారు. వసుంధర ఒత్తిడి తెస్తే 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల వరకు రాజస్థాన్ అధికార బాధ్యతలను పార్టీ ఆమెకు అప్పగించే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం బీజేపీ దృష్టి పూర్తిగా 2024 లోక్‌సభ ఎన్నికలపైనే ఉంది. అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మధ్య జరిగిన పోరుతో రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఎలా చీలిపోయిందో, అదే విధంగా వసుంధర రాజే వల్ల బీజేపీ కూడా బలహీనపడాలని ఆ పార్టీ కోరుకోవడం లేదన్నట్టు సంకేతాలిస్తోంది.

పెరుగుతున్న జిఎస్‌టి వసూళ్లు

- నెలకు సగటున రూ.1.66 లక్ష కోట్లకు చేరిక
- మంత్రి సీతారామన్ వెల్లడి



న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు నెలకు రూ.1.66 లక్షల కోట్లకు చేరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సోమవారం పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభమైన సందర్భంగా లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి రాత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2017 జులైలో జిఎస్‌టి ప్రవేశపెట్టినప్పటి నుంచి ప్రతీ ఏడాది పన్ను వసూళ్లు పెరుగుతూనే వస్తున్నాయన్నారు. గడిచిన ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ప్రతీ నెల రూ.1.50 లక్షల కోట్ల పైనా వసూళు జరుగుతున్నాయన్నారు. గతేడాది తో పోల్చితే 11 శాతం వృద్ధి చోటు చేసుకుంటుందన్నారు. 2022-23లో ప్రతీ నెల సగటున రూ.1.50 లక్షల కోట్లు, 2021-22లో రూ.1.23 లక్షల కోట్లు, 2020-21లో రూ.94,734 కోట్ల చొప్పున ప్రతీ నెల వసూళ్లు జరిగాయన్నారు.

కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మరో ప్రశ్నకు సమాధానంగా చెబుతూ 2021-22లో 30 శాతం, 2022-23లో 22 శాతం స్థూల జిఎస్‌టి వసూళ్లు పెరిగాయన్నారు. వ్యాపారులు స్వయం మదింపు ప్రకారం జిఎస్‌టి చెల్లిస్తున్నారని అన్నారు. ఒకవేళ పన్నులు చెల్లించకున్నా.. తక్కువ చెల్లించినా సంబంధిత వ్యాపారులపై చర్యలు తీసుకునే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఉందన్నారు. ప్రస్తుత ఏడాది నవంబర్‌లో దేశంలో రూ.1,67,929 కోట్ల వస్తు సేవల పన్నులు (జిఎస్‌టి) వసూళ్లయ్యాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 15 శాతం పెరిగాయి. 2023-24లో జిఎస్‌టి వసూళ్లు రూ.1.60 లక్షల కోట్ల మార్కును దాటడం ఇది ఆరోసారి కావడం విశేషం. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో రూ.1.87 లక్షల కోట్ల వసూళ్లు నమోదయ్యాయి.

బీఎఫ్ఎస్ఐ కాన్లేవ్ 2023లో కొత్త ఆవిష్కరణలు

నవతెలంగాణ- హైదరాబాద్

ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ టెక్నాలజీ (ఐఎంటీ), హైదరాబాద్, బీఎఫ్ఎస్ఐ కన్సార్టియం సహకారంతో 'ఇన్క్లూజివ్ గ్రోత్ కోసం ఇన్నోవేషన్స్' అనే నేపథ్యంతో బీఎఫ్ఎస్ఐ కాసవ్ మొదటి ఎడిషన్ ను విజయవంతంగా నిర్వహించింది. భారతదేశం 2027 నాటికి 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడానికి సిద్ధంగా ఉంది. దీనికి ప్రభావవంతమైన ఆవిష్కరణలను చేయాల్సి ఉంటుందని కాన్ క్లేవ్ నొక్కిచెప్పింది. ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (మనీలా), ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ, బంధన్ బ్యాంక్, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సక్సీడ్ ఇన్నోవేషన్ ఫండ్ ప్రతినిధులతో సహా ప్రముఖ వక్తలు, ప్రతినిధులు తమ పరిజ్ఞానం, వ్యూహాలను మార్పిడి చేసుకోవడానికి సమావేశమయ్యారు. ఐఎంటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ శ్రీహర్ష రెడ్డి స్వాగతం పలికారు.

ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఒప్పందాలు

నవతెలంగాణ- హైదరాబాద్

ఈ నేపథ్యంలో, భారతీయ వ్యాపారంలో 125 సంవత్సరాలకు పైగా గొప్ప చరిత్ర కలిగిన గోద్రెజ్ గ్రూప్ రుణ సమస్యలు, సవాళ్లను ఎదుర్కోవ డానికి సిద్ధంగా ఉంది. గోద్రెజ్ బ్రాండ్పై భారతీయ వినియోగదారుల విశ్వాసం తో 'నేషన్-బిల్డింగ్' అనే సిద్ధాంతంతో ముందుకు వెళ్తున్న గోద్రెజ్ క్యాపిటల్, దాని భాగస్వామ్య నెట్వర్క్ను గణనీయంగా విస్తరించడం ద్వారా తన నిర్మాణ్ ప్లాట్ఫారమ్పై పెద్ద ఎత్తున అంచనాలు పెట్టుకుంది. డీబీఎస్ బ్యాంక్ ఇండియా, వీసా, అమెజాన్, ఇతర పరిశ్రమల ప్రముఖులతో భాగస్వామ్యాలు ఎంఎస్ఎంఈ యజమానులకు వృద్ధి అవకాశాలను అందించడంలో గోద్రెజ్ క్యాపిటల్ నిబద్ధత ను నొక్కి చెబుతున్నాయి. ఈ భాగస్వామ్యాలు ఎంఎస్ఎంఈ లను బలోపేతం చేయడానికి రూపొందించబడ్డాయి, వారి వ్యాపార ప్రయాణంలో విభిన్నమైన విలువ ఆధారిత సేవలు, సమగ్ర మద్దతును అందిస్తాయి. దాని నిబద్ధతకు నిదర్శనంగా, భారతీయ ఆర్థిక సేవల రంగం డైనమిక్ ల్యాండ్ స్కేప్ ఎంఎస్ఎంఈ వృద్ధికి చురుగ్గా దోహదపడే దృష్టితో 130 భాగస్వాములను చేర్చడానికి నిర్మాణ్ తన సహకార నమూనాను విస్తరించింది.

జనవరిలో ఫార్మా లైవ్ ఎక్స్‌పో

ముంబయి: ఇండియన్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐడిఎంఎ) వచ్చే నెలలో ముంబయిలో ఫార్మా లైవ్ ఎక్స్‌పో, సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపింది. జనవరి 17-19 తేదిల్లో బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనున్న ఈ ప్రదర్శనకు 500 మంది ప్రదర్శకులు తమ 20,000 ఉత్పత్తులను ప్రదర్శించనున్నారని ఆ సంస్థ తెలిపింది. ఇందులో కేంద్ర ఔషధ శాఖ, ఫార్మాక్సిల్, ఎఫ్ఒపిఇ, ఎఫ్‌పిఎంఇ, బిడిఎంఎఐ తదితర సంస్థలు భాగస్వామ్యం కానున్నాయని ఆ వర్గాలు తెలిపాయి.

మళ్లీ పుంజుకుంటున్న బిట్ కాయిన్

వాషింగ్టన్ : క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్ మళ్లీ పుంజుకుంటుంది. తాజాగా 40వేల డాలర్లకు చేరింది. గతేడాది మే తర్వాత బిట్ కాయిన్ పెరగడం ఇదే తొలిసారి. వివిధ దేశాల కేంద్రీయ బ్యాంకుల ఆంక్షలు, ప్రభుత్వాల కఠిన నిర్ణయాలతో 2022లో బిట్ కాయిన్ భారీగా పతనాన్ని చవి చూసింది. ఇక ముందు కీలక వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉండకపోవచ్చునని యుఎస్ ఫెడ్ రిజర్వు ప్రకటనకు తోడు ద్రవ్యోల్బణం కూడా కాస్త దిగి రావడంతో వచ్చే ఏడాది వడ్డీరేట్లలో కోత విధిస్తామని పేర్కొనడం బిట్ కాయిన్ పుంజు కోవడానికి మద్దతునిచ్చిందని నిపుణులు భావిస్తున్నారు. ఇంతకుముందు 2021 నవంబర్‌లో బిట్ కాయిన్ దాదాపు 69 వేల డాలర్ల ఆల్ టైం గరిష్ట స్థాయికి చేరుకుంది.



నగరంలో మహారాష్ట్ర టూరిజం రోడ్‌షో..

హైదరాబాద్ : మహారాష్ట్ర టూరిజం అండ్ ట్రావెల్ సోమ వారం హైదరాబాద్‌లో రోడ్‌షో నిర్వహించింది. తమ ప్రదర్శనకు భారీ స్పందన లభించిందని ఆ రాష్ట్ర పర్యాటక విభాగం కార్యదర్శి జయశ్రీ భోజ్ తెలిపారు. ఈ షోకు నగరంలోని పర్యాటక రంగంలోని ప్రముఖులు హాజరయ్యారని పేర్కొన్నారు. తమ రాష్ట్రంలో అనేక అధ్యాత్మిక కేంద్రాలు సహా ప్రకృతి అందాలు నెలువై ఉన్నాయన్నారు. అంతరాష్ట్ర పర్యాటకాన్ని ప్రోత్సహించా లనేదే తమ లక్ష్యమన్నారు. తాము దేశంలో నిర్వహిస్తున్న రోడ్‌షోలకు గొప్ప స్పందన లభిస్తుందన్నారు.




ఆప్ ఎంపీ రాఘవ్ చద్దాపై సస్పెన్షన్ ఎత్తివేత

నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో



ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దాపై సస్పెన్షన్ వేటు ఎత్తి వేశారు. ఈ మేరకు సోమవారం రాజ్యసభ చైర్మెన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ సస్పెన్షన్ రద్దు చేశారు. ఆయనపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని బీజేపీ ఎంపీ జివిఎల్ నరసింహారావు ఒక తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు.

సభా కార్యక్రమాలకు హాజరు కాకుండా విధించిన సస్పెన్షన్ కారణంగా ఇంతవరకూ ఆయనకు పడిన శిక్ష సరిపోతుందని, సోమవారం నుంచి ఆయన సస్పెన్షన్ రద్దు చేసే విషయాన్ని సభ పరిశీలించాలని ఆ తీర్మానంలో ఆయన పేర్కొన్నారు. సస్పెన్షన్‌ను రద్దు చేయాలని రాజ్యసభ చైర్మెన్ తీసుకున్న నిర్ణయంపై రాఘవ్ చద్దా హర్షం వ్యక్తం చేశారు. 115 రోజుల సస్పెన్షన్ కాలంలో తనను ఆదరించి, ఆశీస్సులందించిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను సాగిస్తున్న పోరాటానికి అందరూ ధైర్యమిచ్చారని అన్నారు. గత ఆగస్టు 11న రాఘవ్ చద్దా రాజ్యసభ నుంచి సస్పెండయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ (సవరణ)-2023పై ప్రతిపాదిత సెలక్ట్ కమిటీకి అనుమతి తీసుకోకుండానే కొందరు సభ్యుల పేర్లను చేర్చినందుకు ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది. రాజ్యసభ నేత పియూష్ గోయల్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. దీనిపై సభా హక్కుల కమిటీ విచారణ జరిపి, నివేదిక ఇచ్చేంత వరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని రాఘవ్ చద్దా సుప్రీంకోర్టులో సవాలు చేశారు. బేషరతు క్షమాపణకు ఆయన అంగీకరించడంతో ఆయన క్షమాపణను సానుకూలంగా పరిశీలించాలని రాజ్యసభ చైర్మెన్‌కు అత్యున్నత న్యాయస్థానం సూచించింది.



యూనివర్శిటీ, కళాశాలల్లో మోడీ సెల్ఫీపాయింట్ యూజీసీ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం)ఎంపీ వి.శివదాసన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



దేశంలోని యూనివర్శిటీలు, కళాశాలల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఫొటోతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలన్న యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) ఎంపీ వి.శివదాసన్ డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదన దేశంలోని ఉన్నత విద్యా రంగాన్ని అవమానించడమేనని అన్నారు. సంకుచిత రాజకీయ ప్రచారానికి విద్యార్థులను సాధనాలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. యూజీసీ వంటి ముఖ్య సంస్థల సారథ్యంలో ఇలాంటి ఉత్తర్వులిచ్చే వ్యక్తులుండడం దేశ ప్రయోజనాలకు మేలు చేయదని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వును ఉప సంహరించుకునేలా జోక్యం చేసుకోవాలని ప్రధాని మోడీకి ఆయన లేఖ రాశారు.

శివరాజ్ క్యాబినెట్‌లో 12 మంది మంత్రుల ఓటమి



జైపూర్: మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ గెలిచినా ..శివరాజ్ క్యాబినెట్‌లోని 12 మంది మంత్రులు ఓటమిపాల య్యారు. ఆ రాష్ట్ర హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా సహా క్యాబి నెట్‌లోని సీనియర్ మంత్రులు విజయాన్ని అందుకోలేక పోయారు. ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం రాష్ట్రంలో 230 అసెంబ్లీ స్థానాలుండగా... 163 చోట్ల బీజేపీ అభ్యర్థులు గెలిచారు. కాంగ్రెస్ 66 సీట్లు మాత్రమే గెలుచుకుంది. అదే సమయంలో భారత్ ఆదివాసీ పార్టీకి ఒక స్థానం లభించింది. మధ్యప్రదేశ్‌లో అధికారాన్ని నిలబెట్టుకోవడంతో పాటు ఎమ్మెల్యేల సంఖ్యను పెంచుకున్నామని బీజేపీ సంబురాలు చేసుకుంటున్నా.. ఆ 12 మంది మంత్రుల ఓటమిని దిగ మింగుకోలేకపోతోంది.రాష్ట్ర హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా కాంగ్రెస్ అభ్యర్థి రాజేంద్ర భారతిపై 7,742 ఓట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది.

ఓటమిని ఎదుర్కొన్న ఇతర ప్రముఖ మంత్రుల్లో అటర్ నుంచి అరవింద్ భదోరియా, హర్థి నుంచి కమల్ పటేల్ , బాలాఘాట్ నుంచి గౌరీశంకర్ బిసెన్ ఉన్నారు. వీరితో పాటు బద్వానీ నుంచి ప్రేమ్ సింగ్ పటేల్, బమోరీ నుంచి మహేంద్ర సింగ్ సిసోడియా, బద్నావర్ నుంచి రాజవర్ధన్ సింగ్ దత్తిగావ్, గ్వాలియర్ రూరల్ నుంచి భరత్ సింగ్ కుష్వాహా, అమర్పటన్ నుంచి రాంఖేలవన్ పటేల్, పోహ్రీ నుంచి సురేశ్ ధాకడ్, పార్సం నుంచి రాంకిషోర్ కవ్రే ఓడి పోయిన మంత్రుల్లో ఉన్నారు. మరో మంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఉమాభారతి మేనల్లుడు రాహుల్ సింగ్ లోధి ఖర్గాపూర్ నుంచి పరాజయం పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి ఇమర్తి దేవి (సింధియా విధేయురాలు కూడా) దాబ్రా నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ రాజే చేతిలో 2,267 ఓట్ల తేడాతో ఓడిపోయారు. సాత్నా నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన గణేష్ సింగ్ 4,041 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి సిద్ధార్థ్ సుఖ్‌లాల్ కుష్వాహా చేతిలో ఓడిపోయారు.

సీఎం రేసులో పలువురు...

ముఖ్యమంత్రి పదవికి రేసు మొదలైంది. కేంద్ర వ్యవ సాయశాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, మొరెన్ జిల్లాలోని దిమాని అసెంబ్లీ స్థానం నుంచి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)కి చెందిన బల్వీర్ సింగ్ దండోటియాపై 24,461 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మరో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ పటేల్ కాంగ్రెస్‌కు చెందిన లఖన్ సింగ్ పటేల్‌ను 31,310 ఓట్ల తేడాతో ఓడించి నర్సింగ్‌పూర్ అసెంబ్లీ స్థానంలో గెలుపొందారు.ముఖ్యమంత్రి పదవికి మరో అభ్యర్థి, బీజేపీ జనరల్ సెక్రెటరీ కైలాశ్ విజయ వర్గియా కాంగ్రెస్ అభ్యర్థి , సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ శుక్లాను ఓడించారు.

'ఓటుకు నోటు' కేసు విచారణ జనవరికి వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణను సుప్రీంకోర్టు జనవరి నెలకు వాయిదా వేసింది. 'ఓటుకు నోటు' కేసు నుంచి తనను తప్పించాలంటూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇటీవల విచారణ సందర్భంగా రేవంత్ వేసిన రెండు పిటిషన్లను కొట్టేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం, వెంకట వీరయ్య పిటిషన్‌ను వాయిదా వేసింది. ఈ పిటిషన్ సోమవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది.

పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, తెలంగాణ ప్రభుత్వం తరపు స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్ష పిచారాలు హాజరయ్యారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగాలేనందున వాదనలు కొనసాగించలేనని సిద్ధార్థ లూత్రా కోర్టుకు నివేదించారు. అందువల్ల ఈ పిటిషన్ తో పాటు దీనికి అనుబంధంగా మరో పిటిషన్ విచారణను వాయిదా వేయాలని అభ్యర్థించారు. అయితే జనవరిలో విచారణ చేపట్టేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా అంగీకారం తెలపగా.. జనవరి 6 కాకుండా మరే ఇతర రోజైన విచారణ చేపట్టాలని మరోసారి కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ధర్మాసనం కేసు విచారణను జనవరి నెలకు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది.

ఇండోనేషియాలో పేలిన అగ్నిపర్వతం.. 11 మంది హైకర్లు మృతి



జకార్తా: పశ్చిమ ఇండోనేషియాలోని అగ్ని పర్వత్వం పేలడంతో 11 మంది హైకర్లు మరణిం చారు. మరో ముగ్గురిని సహాయక బృందాలు రక్షించినట్లు అధికారులు సోమవారం తెలిపారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. సుమత్రా ద్వీపంలో 2,891 మీటర్లు (9,484 అడుగుల) ఎత్తులో ఉన్న మౌంట్ మరాపీ ఆదివారం విస్ఫోటనం చెందింది. అగ్ని పర్వతం నుండి ఎత్తులో మూడు వేల మీటర్ల ఎత్తులో బూడిద చిమ్మిన దృశ్యాలు మీడియాలో వైరలయ్యాయి. సమీప గ్రామాలపై బురద ప్రవహించినట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం ఈ పర్వతంపై మొత్తం 75 మంది ట్రెక్కింగ్ వెళ్లినట్లు పదాంగ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ అధ్యక్షుడు అబ్దుల్ మాలిక్ వెల్లడించారు. వీరిలో 11 మంది పర్యాటకులు మరణించినట్లు నిర్ధారించారు. 12 మంది గల్లంతు కాగా, మరో 49 మంది పర్వతం నుండి కిందకి దిగారని, వారిని ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. అగ్నిపర్వతం వద్ద కాలిన గాయాలతో ముగ్గురు కనిపించారని, వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మాలిక్ వివరించారు.

ఇప్పటికీ విస్ఫోటనం కొనసాగుతోందని, దీంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అన్నారు. అగ్నిపర్వతం నుండి పొగ, బూడిద సమీప ప్రాంతాలను కమ్మేశాయని చెప్పారు. విస్ఫోటనం తర్వాత బూడిద వర్షం కురిసిందని మౌంట్ మారాపి మానిటరింగ్ స్టేషన్‌లోని అధికారి అహ్మద్ రిఫాండి తెలిపారు. 10,000 కన్నా ఎక్కువ జనాభా ఉన్న పశ్చిమ సుమత్రాలోని మూడవ అతిపెద్ద నగరమైన బుకిట్టింగీని కూడా బూడిద కమ్మేసిందని అన్నారు. గ్రామస్తులకు మాస్కులు అందించామని, ఇళ్లలోనే ఉండాల్సిందిగా ఆదేశించినట్లు స్థానిక విపత్తు ఏజన్సీ అధికారి అడే సెటియావాన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇండోనేషియా ద్వీప సమూహం పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉందని, ఖండాల ప్లేట్ల కదలిక కారణంగా ఈ ప్రాంతంలో తరుచూ అగ్నిపర్వతాల విస్ఫోటనం, భూకంపం సంభవిస్తుంటాయి. ఆగ్నేయాసియా దేశంలో సుమారు 130 క్రియాశీల అగ్నిపర్వతాలు ఉన్నాయి.



ఉమ్మడి ఆస్తుల విభజన జాప్యంపై... దాఖలైన పిటిషన్‌పై విచారణ మార్చికి వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉమ్మడి ఆస్తుల విభజనలో జాప్యంపై దాఖలైన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వచ్చే ఏడాది మార్చికి వాయిదా వేసింది. ఆస్తుల విభజన వ్యవహారంలో జాప్యం పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఇప్పటికే ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. కాగా మరోసారి ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్టితో కూడిన ధర్మాసనం ముందుకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేంద్రం తరపు హాజరైన న్యాయవాదులు ఈ సందర్భంగా పలు అంశాలను ప్రస్తావించారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొన్న ధర్మాసనం... వివిధ అంశాల రీత్యా ఈ పిటిషన్ పై తదుపరి విచారణను మార్చికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది.